

సమావేశంలో మాట్లాతున్న ఇస్లావత్ రాంచందర్‌నాయక్

రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, మే 18: ఈ నెల 27న జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకను శాసన మండలికి పంపాలనే ఆలోచనతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాకేశ్‌రెడ్డికి ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చినట్లు చెప్పారు. ఆయనను గెలిపించుకోవడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ నెల 21న హాలియాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, మైనార్టీసెల్ అధ్యక్షుడు దస్తగిరి, శ్యాంసుందర్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు చింతకాయల యాదయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు చందునాయక్, నాయకులు బైరం కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

చందంపేట : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గిరిజన సర్పంచుల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జర్పుల లోక్యానాయక్ కోరారు. శనివారం విలేకరుల మాట్లాడుతూ తనకు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాకేశ్‌రెడ్డిని గెలిపించేందుకు పట్టభద్రులు కృషి చేయాలని కోరారు.

వార్డుసభ్యుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

వార్డు సభ్యుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, మే 18 : నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన 6వ వార్డు సభ్యుడు చేపూరి రవి శుక్రవారం పాముకాటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం రవి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం

- భారత ఆహారసంస్థ డివిజనల్ మేనేజర్ సుశీల్‌కుమార్ సింగ్

నల్లగొండ సిటీ, మే 18 : ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణకు భారత ఆహార సంస్థ అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని సంస్థ నల్లగొండ డివిజనల్ మేనేజర్ సుశీల్‌కుమార్‌సింగ్ అన్నారు. హైదరాబాద్ కాచిగూడలోని ప్రతిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సంస్థ జిల్లా కార్యాలయంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆదేశాల మేరకు ప్రతి రెవెన్యూ జిల్లాలో ఒక ఆస్పత్రిని ఎంపానెల్ చేసుకునే దిశగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తమ ఆరోగ్యం పట్ల ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఆస్పత్రి ప్రతినిధి డాక్టర్ జగదీశ్ మాట్లాడుతూ హెల్త్ స్కీం ద్వారా 90 మంది ఉద్యోగులు వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు రఘుపతి, కేఎన్‌కే ప్రసాద్, కేకేషా, సతీశ్, గాంధీ, భిక్షపతి పాల్గొన్నారు.

ఎన్‌జీ కళాశాలలో డిగ్రీలో రెండు కొత్త కోర్సులు

రామగిరి, మే 18: నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీలో రెండు కొత్త కోర్సులు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ (ఈహెచ్‌పీ) స్పెషల్ కోర్సు, బీకాం ఫైనాన్స్ కోర్సు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. కళాశాలలో వివిధ కోర్సుల్లో కలిపి డిగ్రీ ప్రథ సంవత్సరంలో 1560 సీట్లు అందుబాటులో ఉన్నాయ, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు https://dost.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు కళాశాల దోస్తు కోఆర్డినేటర్ వెంపటి శ్రీనివాసులు (9440838371), కళాశాల హెల్ప్‌లైన్ సెంటర్ టెక్నికల్ కోఆర్డినేటర్ రావిరాల రాజశేఖర్(9985824737)ను సంప్రదించాలని సూచించారు.

ఆర్థిక సాయం

నల్లగొండ సిటీ, మే 18 : పిడుగుపడి ఇటీవల మృతి చెందిన గీత కార్మికుడు తలారి ఊషయ్య కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కానా వలంటీర్లు నాతి పాండు, బల్గూరి వెంకన్న, మల్లయ్యగౌడ్, వెంకన్న, గణేశ్ ఉన్నారు.

చందంపేట(నేరేడుగొమ్ము), మే 18 : ఇటీవల మృతి చెందిన నేరేడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన ఎద్దు కిరణ్ తల్లిదండ్రులకు శనివారం పార్వతీపుత్ర హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రూ.10వేలను అందించారు. దాందో పాటు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగాల హరీశ్‌చారి, సభ్యులు రామకృష్ణ, శంకర్, జనార్దన్, ఆంజనేయులు, కుంభం ఆంజనేయులు, యుగేంధర్, బ్రహ్మచారి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినది

కందికట్ట విజయశ్రీ W/o.మేకల సత్యనారాయణ, శివాజినగర్, నల్లగొండ Town & Dist., నివాసి యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ (No.12190/2023) మరియు లీఫ్ డాక్యుమెంట్ (No.188/2005) నల్లగొండ Townలో శివాజినగర్ నుండి రిజిస్ట్రేషన్ ఆఫీసుకి ప్లైషైన ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు సంప్ర|| 9490193576.

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

WANTED

నల్లగొండలోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు: 20 - 40 సం||రాలు, కనీస ఎత్తు 5.9, విద్యార్హత: SSC పాస్, జీతం: 12000/- ఇంటర్వ్యూ తేది:19.05.2024, 10.00 AM సంప్ర||సెల్:9652522023, 9885580339, ఫోన్: 08682-234423.
NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రోగుల సంఖ్యకు అనుగుణంగా ఆస్పత్రుల్లో సౌకర్యాలు

- రాష్ట్ర వైద్య విధానపరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్

ఏరియా ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

మిర్యాలగూడ, మే 18: జిల్లాలోని ఏరియా ఆస్పత్రుల్లో రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వైద్య విధానపరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని ఆయన సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రిలో బయటి రోగులతోపాటు ఇన్‌పేషంట్ల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. వారికి సౌకర్యాలు కల్పించే విధంగా మరో వంద పడకలతో కొత్త భవనం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఎముకల ఆపరేషన్లతోపాటు కంటి, ప్రసూతి, శిశు వైద్య సేవలు బాగా అందుతున్నాయన్నారు. ఆస్పత్రిలో లోపాలు పరిశీలించి సరిచేసేందుకు తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇక్కడ ఆర్థిక అవసరాలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని, జిల్లాలోని అన్ని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించి సమగ్ర నివేదిక రూపొందిస్తామన్నారు. కొత్త భవనం పూర్తయితే మిర్యాలగూడ ఆస్పత్రి కారిడార్‌లో రోగులు ఉండాల్సిన అవసరం ఉండదన్నారు. అనంతరం కొత్త భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట డీసీహెచ్ఎస్ మాతృనాయక్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరథ్, రంగయ్య, రాంబాబు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులు

రామగిరి, మే 18 : జిల్లాలోని ఐటీఐల్లో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నల్లగొండలోని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, అడ్మిషన్ల కన్వీనర్ ఎం.గోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి జూన్ 10 వరకు మొదటి విడుత అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు http://iti.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

రామగిరి, మే 18: నల్లగొండ పట్టణంలోని సాయినగర్‌లో గల షిర్డీసాయిబాబా ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, రాత్రి స్వామివారికి పల్లకీ సేవ నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బుర్రి భూపతి రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, మే 18: పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న 11కేవీ లైన్ షిఫ్టింగ్ పనులు చేయడం కోసం ఎఫ్‌సీఐ సబ్‌స్టేషన్ నుంచి ఎలసీ తీసుకున్నందున ఆదివారం ఉదయం 7 నుంచి 9గంటల వరకు పట్టణంలోని ఎఫ్‌సీఐ, ప్రకాశ్‌నగర్, బాపూజీనగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో పట్టణ ఏఈ ఎస్.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్నగౌడ్

శాలిగౌరారం, మే 18 : తిరుమలగిరి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి మండలంలోని పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, మామిడి రమేశ్, చిరబోయిన శ్రీనివాస్, బట్ట వీరబాబు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత

- పరస్పరం దాడులకు పాల్పడిన అక్రమ రవాణా నిందితులు
- ఒకరికి గాయాలు, కారు ధ్వంసం
- కేసు నమోదు

పోలీసులు పట్టుకున్న గోవుల డీసీఎం

దేవరకొండరూరల్, మే18 : అక్రమంగా ఆవులను తరలిస్తున్న డీసీఎంను శనివారం పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. సీఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. డీసీఎంలో అక్రమంగా గోవులను తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు మండలంలోని పడ్మట్‌పల్లి స్టేజ్ వద్ద వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. డీసీఎంను దేవరకొండ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డీసీఎంలో 52 ఆవులు, ఒక లేగదూడ ఉన్నట్లు సీఐ తెలిపారు. డీసీఎంను స్టేషన్‌కు తరలిస్తున్న క్రమంలో నిందితులకు చెందిన రెండు గ్రూపులు కొండభీమనపల్లి శివారులో కర్రలు, రాడ్లతో ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారని, పోలీసులు అక్కడికి చేరుకోవడంతో పరారైనట్లు చెప్పారు. ఎస్.శేఖర్‌గౌడ్ అతడి అనుచరులు ఒక గ్రూపుగా, ఆర్.కృష్ణ అతడి అనుచరులు మరో గ్రూపుగా ఏర్పడి దాడులు చేసుకున్నారు. ఈదాడిలో నిందితుడు ఆర్.కృష్ణకు తీవ్ర గాయాలు కాగా అతడి కారు ధ్వంసమైనట్లు సీఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

వాసవీ మాతకు ప్రత్యేక పూజలు



దేవరకొండలో పూజల్లో పాల్గొన్న మహిళలు

రామగిరి, మే 18: వాసవీ మాత జయంతిని పురస్కరించుకొని నల్లగొండలోని బీట్ మార్కెట్‌లోని వాసవీ మాత ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమ పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదే విధంగా వన్‌టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలోని వాసవీ భవన్‌లో ఆర్య వైశ్య పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వాసవిమాతకు పూజలు నిర్వహించారు.

వాసవిక్లబ్ ఆధ్వర్యంలో

నకిరేకల్ : పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవీ మాత పారాయణం, అష్టోత్తరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పల వెంకటరమణ, రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు బొల్లం కృష్ణమూర్తి, శివకోటి ఆంజనేయులు, చార్టర్ ప్రెసిడెంట్ గుండా గోపికల్యాణి, అధ్యక్షుడు గుండా నరేందర్‌కరుణ, ప్రధాన కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, రాగ కవిత, కోశాధికారి బచ్చు శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు.

హాలియాలో అన్నదానం

హాలియా : గ్రేటర్ వాసవిక్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో శనివారం హాలియాలో వాసవీ మాత జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రేటర్ వాసవిక్లబ్ రీజియన్ చైర్మన్ కొండూరు శోభన్‌బాబు, ఆర్యవైశ్యసంఘం నాయకులు వీరమల్ల కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు లింగయ్య, పాంపాటి శ్రీను, కొండూరు గణేశ్, జోన్ చైర్మన్ సతీశ్, గంది మహేశ్, నేలంటి శ్రీధర్, గట్టు వెంకటేశ్వర్లు, కేశ చంద్రశేఖర్, వనిత క్లబ్ అధ్యక్షురాలు కుక్కడపు ఝాన్సీలక్ష్మి, గార్లపాటి శోభ, నీల ఉష నాయకులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులో గల వాసవీ మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్దన్, కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, సభ్యులు కామిశెట్టి పాండరయ్య, తేరటిపల్లి బుచ్చిరాములు, విఠల్, సోమ జగన్, బూర్గు కుమార్, హరిప్రసాద్, మిర్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

20 వరకు పాలిసెట్‌కు అపరాధ రుసుముతో దరఖాస్తులు

రామగిరి, మే 18 : పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లొమో కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్-2024కు ఈ నెల 20 లోపు రూ.300 అపరాధ రుసుముతో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని నల్లగొండ, సూర్యాపేట జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్ జానకిదేవి, సీహెచ్. నరసింహారావులు శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఎంట్రెన్స్ టెస్ట్ కోసం ఇప్పటి వరకు నల్లగొండ జిల్లాలో 3700 మంది, సూర్యాపేట జిల్లాలో 2362 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. వారి కోసం నల్లగొండలో 9, సూర్యాపేటలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 24న పాలిసెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఇంటర్‌లో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు

నల్లగొండ సిటీ, మే 18 : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని నల్లగొండ రీజియన్ సమన్వయ అధికారి లక్ష్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు అర్హులని, ఈ నెల 23న బాలురు, 25న బాలికలకు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల అవంతీపురంలో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే వారు ఒరిజినల్ టీసీ, మెమో, స్టడీ,కండక్ట్, సర్టిఫికెట్లు, కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫొటోలతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు.

యువకులకు క్రికెట్ కిట్ పంపిణీ

నార్కట్‌పల్లి, మే18 : తొండల్‌వాయి గ్రామానికి చెందిన బింగి మహేశ్ శనివారం గ్రామ యువతకు క్రికెట్ కిట్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుశల్‌రెడ్డి, బెల్లి స్టాలిన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎప్‌సెట్ ఫలితాల్లో 'ప్రగతి' విద్యార్థుల ప్రతిభ

ఆర్. శ్రీనందన | మ.నోజ్‌కుమార్ | ఎస్.రూపాంజలి

రామగిరి, మే 18: టీఎస్ ఎప్‌సెట్ -2024 ఫలితాల్లో నల్లగొండలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి సత్తాచాటారని కళాశాల యాజమాన్యం తెలిపింది. కళాశాలకు చెందిన ఆర్. శ్రీనందన 747 ర్యాంక్, ఎమ్.మనోజ్‌కుమార్ 867, ఎస్.రూపాంజలి 1545, ఆర్.చందన దుర్గ 1552, టి.మనీశ్ 2189, ఎన్.అనూరాధ 2329, ముక్షిత్ 2568 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. దాంతో పాటు 81 మంది విద్యార్థులు 25 వేల లోపు ర్యాంకులు సాధించారని, తమ కళాశాల విద్యార్థులు నల్లగొండ జిల్లాలోనే ఉత్తమ ర్యాంకులు సాధించారని వెల్లడించారు. శనివారం విద్యార్థులను కళాశాల వైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు ఎ.నరేందర్‌బాబు, ఎన్.శశిధర్‌రావు, చందా శ్రీనివాస్, పైళ్ల రమేశ్‌రెడ్డి అభినందించారు.

ఎప్‌సెట్‌లో నల్లగొండ గౌతమి విద్యార్థుల ప్రభంజనం

ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు స్వీటు తినిపిస్తున్న కళాశాల డైరెక్టర్ రమణారెడ్డి

రామగిరి, మే 18 : టీఎస్ ఎప్‌సెట్-2024 ఫలితాల్లో నల్లగొండలోని గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. కళాశాలకు చెందిన అఖిల్ వర్మ 397 ర్యాంక్, అక్షిత 1450, మహమ్మద్ ఉజైర్ 1745, యాస్మిన్ 2736, ఫైజా అఫ్‌శీన్ 3020, అభిముల పూజిత 3030, టి.గ్రీష్మ 3159, ఆఫియా సదాఫ్ 3847, ఎల్.లహరి 5446, అనికేత్ 5967, సౌమ్య 6372, సాయి నిఖిత 6611 ర్యాంకులు సాధించారని, దాంతో పాటు అత్యధిక మంది విద్యార్థులు 13వేల లోపు ర్యాంకులు సాధించినట్లు వెల్లడించింది. ర్యాంకులు సాధించిన విద్యార్థులను శనివారం కళాశాల యాజమాన్యం కాసర్ల వెంకట్‌రెడ్డి, చల్లా వెంకటరమణ, కొమ్మిడి రఘుపాల్‌రెడ్డి, పుట్ట వెంకటరమణారెడ్డి, అధ్యాపక బృందం అభినందించింది.

జాస్రిత అకాడమీ విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

అబ్దుల్ రెహమాన్

రామగిరి, మే 18: ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ మెడికల్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీఎస్ ఎప్‌సెట్)ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. ఇందులో నల్లగొండలోని జాస్రిత అకాడమి విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు సంస్థ నిర్వహకులు వెల్లడించారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో అబ్దుల్ రెహమాన్ రాష్ట్ర స్థాయిలో 741వ ర్యాంక్, నిశాత్ ఫాతిమా 1091, ఫహద్ 2227, ఫైజా అఫ్‌శీన్ 3032, పూజిత 3299, నిత్య 3612 ర్యాంక్ సాధించినట్లు వెల్లడించారు. దాంతో పాటు మరో 20 మంది విద్యార్థులు 5వేలలోపు ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం అభినందించింది.

ఎప్‌సెట్‌లో మిర్యాలగూడ కేఎల్ ఎన్ విద్యార్థుల హవా

అద్వితీకృష్ణ | ఎన్. సమీర్ | డి.అరవింద్

మిర్యాలగూడ, మే 18 : ఎప్‌సెట్ ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ ఎన్ కళాశాల విద్యార్థులు జిల్లాలోనే అత్యుత్తమ ప్రతిభ చాటినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు. కళాశాలకు చెందిన బి.అద్వితీ కృష్ణ 275వ ర్యాంక్, ఎస్.సమీర్ 1278, డి.అరవిద్ 3547, పి.సంజన 4305, ఆర్.అనిత 8448, సీహెచ్.శృతికీర్తన 10,690, జె.రేణుక 14,085, జి.జ్యోతి 16,212, ఆర్.శ్రవణ్‌కుమార్ 17,865 ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నారు. దాంతో పాటు 30 మంది విద్యార్థులు 30వేల లోపు ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు పీఎల్ ఎన్.రెడ్డి, హనుమంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, చైతన్య అభినందించారు.

పాదచారులకు మజ్జిగ పంపిణీ

మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలు

నార్కట్‌పల్లి, మే18 : వేసవి కాలంలో పాదచారుల దాహార్తి తీర్చేందుకు మండల కేంద్రంలోని నల్లగొండ చౌరస్తా వద్ద శనివారం పసునూరి సాయిచరణ్ జ్ఞాపకార్థం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు పసునూరి చంద్రశేఖర్ పద్మ, స్థానికులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

త్రిపురారం, మే 18: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బైరం రవి సతీమణి బైరం దేవేంద్ర అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి వారి ఇంటికి వెళ్లి దేవేంద్ర మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మార్తి భరత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అనుముల శ్యాంసుందర్‌రెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కోటిరెడ్డి ఉన్నారు.

వీసీల నియామకంలో బీసీలకు అవకాశం కల్పించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జా